

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

మంగళవారం 19, ఆగస్టు 2025 పేజీలు - 8


## విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని మంత్రి ఉత్తమ్‌కు వినతి

కోదాడ, మేజర్‌న్యూస్ : తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కోదాడ విశ్రాంత ఉద్యోగులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య ఆధ్వర్యంలో సోమవారం కోదాడకు వచ్చిన మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ప్రధానంగా ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, పాత్రికేయులకు ఉచిత వైద్య పథకం అమలు చేయాలని, రిటైర్ అయ్యి చాలా కాలమవుతున్న నేటి వరకు బెనిఫిట్స్ అందక విశ్రాంత ఉద్యోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, తక్షణమే ప్రధానమైనటువంటి సమస్యలను పరిష్కరించాలని వారిని కోరారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ వీలైనంత త్వరలో తమ సమస్యలన్నింటినీ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, వేనేపల్లి శ్రీనివాసరావు, బొల్లు రాంబాబు, పొట్ట జగన్మోహన్ రావు, విద్యాసాగర్, రఘువర ప్రసాద్, ఖలీల్ అహ్మద్, గడ్డం నరసయ్య, హరిబాబు, పిచ్చిరెడ్డి, ప్రభాకర్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.




## నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదు

### జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

### వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు వీడియో కాన్ఫరెన్స్





***ఉమ్మడి నల్గొండ జిల్లా బ్యూరో***

నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరత లేదని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకే. సుమారు 70 శాతం మంది రైతులు యూరియాను కొనుగోలు చేశారని, జిల్లాలో ప్రణాళిక ప్రకారం యూరియాను రైతులకు అందించడం జరుగుతున్నదని అన్నారు. సోమవారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతో కలిసి హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలతో యూరియా, ఇతర ఎరువుల లభ్యత, నియంత్రణలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి, ఇతర అధికారులతో సమీక్షిస్తూ యూరియాను వ్యవసాయేతర పనులకు వాడకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒకవేళ ఎవరైనా వ్యవసాయానికి కాకుండా పరిశ్రమలు, ఇతర పనులకు వాడినట్లయితే అలాంటి వారిపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఆదేశించారు. యూరియా పక్కదారి పట్టకుండా పోలీస్, రెవిన్యూ, ఇతర అధికారులు,సిబ్బందితో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ కమిటీలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. యూరియా కొరతను అధిగమించేందుకు రైతులు ఒక పంట కాలంలో నానో యూరియాను వినియోగించాలని, నానో యూరియా వల్ల మంచి ఫలితాలను పొందవచ్చని, ఈ విషయంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ఆమె ఆదేశించారు. అంతకు ముందు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ సంవత్సరం ముందుగానే వర్షాలు ప్రారంభం కావడం, కేంద్రం నుండి యూరియా సకాలంలో రాకపోవడం, అంతర్జాతీయ సమస్యల కారణంగా యూరియాకు కొరత ఏర్పడిందని అన్నారు. జింకు, డీఏపీ వంటి యూరియా ధరలు ఎక్కువగా ఉండటం, యూరియా ధర తక్కువగా

మిగతా 2లో

### నాడు ఎలా ఉండే- అభివృద్ధితో నేడు ఎలా మారే అనే నినాదంతో

## అభివృద్ధి పై రీల్స్ తీసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించాలి

- సోషల్ మీడియాలో మహిళా వారియర్స్‌కు అవకాశం ఇవ్వాలి
- ప్రభుత్వ పని తీరు, అభివృద్ధిపై న్యూట్రల్ ఓటర్స్‌ను కలవాలి
- నెగిటివ్ కామెంట్స్ పై దీటుగా స్పందించాలి
- భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి

వివరాలు 3లో





## ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులు త్వరగా పూర్తి చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం వంగపల్లి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల పనులను జిల్లా కలెక్టర్ పరిశీలించడం జరిగింది. గ్రామంలో మొత్తం ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణంలో ఉన్నాయని, అవి ఏఏ దశలో ఉన్నాయ అని ఎంపిడిఓని అడిగి తెలుసుకున్నారు. లెంటల్ లెవల్ వరకు పూర్తి అయి స్లాబ్ దశ వరకు పనులు జరుగుతున్న ఇందిరమ్మ ఇంటి ని పరిశీలించారు.ఇప్పటి వరకు బిల్లు పడిందా అని అడిగితే అకౌంట్‌లో వచ్చాయని లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, హౌసింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత

## – బిఆర్ఎస్ భువనగిరి పార్లమెంటు ఇంచార్జీ క్యామ మల్లేష్ కురుమ

## – ఘట్టుప్పల్ గ్రామంలో ఘనంగా బోనాలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత కలుగుతుందని బిఆర్ఎస్ పార్టీ భువనగిరి పార్లమెంటు ఇంచార్జీ క్యామ మల్లేష్ కురుమ అన్నారు. సోమవారం మునుగోడు నియోజకవర్గం ఘట్టుప్పల్ మండల కేంద్రంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ శ్రీ బీరప్ప స్వామి మరియు మహాకాళీ అమ్మవారి బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై స్వామి అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీరప్ప జాతర ఊరి ఐక్యతకు ప్రతీక అన్నారు. స్వామి అమ్మవార్ల ఆశీర్వాదంతో గ్రామస్తులు పాడిపంటలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి సంవత్సరం ఇది గ్రామస్తులందరినీ ఒక వేదికపై కలుపుతుందని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో, తాజా మాజీ జడ్పీటీసీ కర్నాటి వెంకటేశం, కురుమ యువ చైతన్య సమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుండే వెంకటేశం, మాజీ వైస్ ఎంపీపీ అవ్వారి శ్రీనివాస్, గట్టుప్పల్ కురుమ సంఘం అధ్యక్షులు కుండే సత్తయ్య, యూత్ అధ్యక్షులు జూలూరి పురుషోత్తం, ఆరిఫ్, చేరుపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేస్తే

## – ప్రజలే వెంటాడి వేటాడి కొడతారు

## – చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ

## – ఖబర్దార్ కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి

## – ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్

## – పాత్రికేయుల సమావేశంలో మునుగోడు కాంగ్రెస్ మండల నాయకులు

మునుగోడు, మేజర్‌న్యూస్ : ప్రజాసేవే పరమావధిగా, తన తుది శ్వాస వరకు మునుగోడును అభివృద్ధి చేయాలన్న దృఢ సంకల్పంతో ముందుకు వెళ్తున్న రాజగోపాల్ రెడ్డిపై అసత్య ఆరోపణలు చేస్తే నియోజకవర్గ ప్రజలు చూస్తూ ఊరుకోరని, వెంటాడి వేటాడి కొడతారని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ,ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్‌లు మునుగోడు మాజీ ఎంఎల్ఏ కూసుకుంట్ల ప్రభాకర్ అనుచరులను హెచ్చరించారు. సోమవారం మునుగోడు నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి, ఆయన అనుచరులు రాజ్ గోపాల్ రెడ్డిపై చేసిన అసత్య ఆరోపణలను తీవ్రంగా ఖండించారు.మునుగోడు అభివృద్ధి విషయంలో ఏ పార్టీ వాళ్లు కాంట్రాక్టు పనులు చేసినా కూడా బిల్లులు ఇప్పిస్తున్న చరిత్ర రాజగోపాల్ రెడ్డిది అన్నారు.గతంలో ఎమ్మెల్యేగా ఉన్న కాలంలో



మేము అభివృద్ధి పనులు చేస్తామంటే కనీసం శిలాఫలకం వేయడానికి కూడా ఒప్పుకోలేని నీచపు బుద్ధి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డిది మండిపడ్డారు.ఎమ్మెల్యేగా ఐదు సంవత్సరాల కాలంలో ఎటువంటి అభివృద్ధి చేయకపోతే బిఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బందులు పెడుతుంటే తన పదవిని త్యాగం చేసి ప్రభుత్వాన్ని నియోజకవర్గ ప్రజల కాళ్ళ దగ్గరికి తీసుకొచ్చి అభివృద్ధి చేసిన ఘనత రాజగోపాల్ రెడ్డిది అన్నారు. ప్రజా ప్రతినీదులు, అధికారుల దగ్గర ముడుపులు తీసుకునే స్థాయి మీదని ఆరోపించారు. మీరు, మీ చెంచాలు, మీ జోకుడు గాళ్లు రాజగోపాల్ రెడ్డి గురించి మాట్లాడే ముందు ఒళ్ళు దగ్గర పెట్టుకొని మాట్లాడితే మరీ మంచిదని లేకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ పాత్రికేయుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మునుగోడు పట్టణ అద్యక్షుడు ఆరేళ్ల సైదులు, మాజీ ఎంపీటీసీలు పందుల భాస్కర్, వనం యాదయ్య, మాజీ సర్పంచులు జాల వెంకటేశ్వర్లు, నడింపల్లి యాదగిరి, పంతంగి స్వామి, నకిరికంటి యాదయ్య, గురిజ నరసింహ గౌడ్,జనిగల ముత్యాలు, దండు లింగస్వామి యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జల మణికంఠ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నక్క వెంకన్న యాదవ్, దుబ్బ ప్రభాకర్, జంగం ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎస్ రద్దుపై చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయండి

## – పిఆర్టియు టీఎస్ మండల అధ్యక్షుడు యూసుఫ్ పాషా

## – సిపిఎస్ రద్దుపై సెప్టెంబరు 1 మహాధర్నా పోస్టర్ ఆవిష్కరణ



మునుగోడు, మేజర్‌న్యూస్ : సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ పిఆర్టియుటిఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1చేపట్టిన మహా ధర్నాను విజయవంతం చేయాలని పిఆర్టియుటిఎస్ మండల అధ్యక్షుడు యూసుఫ్ పాషా పిలుపునిచ్చారు. సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1 చలో హైదరాబాద్ మహాధర్నా పోస్టర్ ను ఉపాధ్యాయులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చలో హైదరాబాద్ మహా ధర్నాకు వచ్చే వచ్చే ప్రతి ఉపాధ్యాయుడు విధిగా సెలవు పెట్టుకోవాలని తెలిపారు. శాంతియుతంగా జరిపే మహా ధర్నాకు మండలం నుంచి ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్టియు టిఎస్ మండల ప్రధాన కార్యదర్శి మేకల అన్నపురెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు డి.కళావతి, వై.సునీత, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, కొండ్రెడ్డి సత్తిరెడ్డి, వలిపాషా, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్, మండల కార్యదర్శి జి.నరసింహ, ధనలక్ష్మి, ఐయేషా,బాబురావు, ధనభార్గవి,ఉమాశంకర్, శశిధర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాటమయ్య బోనాలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో బోనాలు నిర్వహించారు. గోడకొండ్ల గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో కాటమయ్య బోనాలు నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. వందలాది మంది మహిళలు మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంగిరేకుల గోవర్ధన్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ కాంగ్రెస్ నాయకుల మద్దెల కృష్ణ, కడారి జంగయ్య, పాలకుర్ల కృష్ణ, అల్వాల జంగయ్య గౌడ్, కృష్ణ, శంకర్, వెంకటయ్య, చారి, నారాయణ గౌడ్, గౌడ సంఘం నాయకులు, కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, మహిళలు, వివిధ పార్టీల నాయకులు, యువకులు తదితరులున్నారు.

# సాగర్‌లో పర్యాటకుల తాకిడి






నాగార్జునసాగర్, మేజర్‌న్యూస్ : సెలవు రోజులు కాకపోయినా సాగర్ అందాలను తిలకించడానికి సుదూర ప్రాంతాల నుంచి పర్యాటకుల తాకిడి, వాహనాల రద్దీ ఏమాత్రం తగ్గలేదు దీనితో 26 గేట్ల ద్వారా సాగర్ ప్రాజెక్ట్ స్పీల్ వే మంచి జాలువారుతున్న అందాలను పర్యాటకులు సెల్ఫీలతో తమ ఫోన్లలో బంధిస్తు ఆనందిస్తున్నారు పర్యాటకులు భారీగా పెరగడంతో హిల్ కాలనీలో ఉన్న, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు, జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం, కొత్త వంతెనల వద్ద పర్యటకులతో కళకళలాడింది. దీనితో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది దీనితో పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను పునరుద్ధరిస్తూ ఉన్నారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ప్రాజెక్టు అందాలను దగ్గర నుండి తిలకించడానికి ప్రాజెక్టు పైకి ఎవరిని అనుమతించకపోవడంతో పర్యాటకులు తీవ్ర నిరాశతో వెను తిరుగుతున్నారు.వాహనాల రద్దీ ఏమాత్రం తగ్గలేదు దీనితో 26 గేట్ల ద్వారా సాగర్ ప్రాజెక్ట్ స్పీల్ వే మంచి జాలువారుతున్న అందాలను పర్యాటకులు సెల్ఫీలతో తమ ఫోన్లలో బంధిస్తు ఆనందిస్తున్నారు, పర్యాటకులు భారీగా పెరగడంతో హిల్ కాలనీలో ఉన్న, ప్రాజెక్టు పరిసర ప్రాంతాలు, జలవిద్యుత్ ఉత్పత్తి కేంద్రం, కొత్త వంతెనల వద్ద పర్యటకులతో కళకళలాడింది. దీనితో వాహన రాకపోకలకు అంతరాయం ఏర్పడింది దీనితో పోలీసులు ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను పునరుద్ధరిస్తూ ఉన్నారు. అయితే భద్రతా కారణాల దృష్ట్యా ప్రాజెక్టు అందాలను దగ్గర నుండి తిలకించడానికి ప్రాజెక్టు పైకి ఎవరిని అనుమతించకపోవడంతో పర్యాటకులు తీవ్ర నిరాశతో వెను తిరుగుతున్నారు. సెల్ఫీలతో సరిపెట్టుకోవడం జరిగినది,

# రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న

హాలియా, మేజర్‌న్యూస్ : మల్లెవానికుంట తండా రమావత్ పెళ్లి సందడి శంకర్ నాయక్ ఆహ్వానం మేరకు రిసెప్షన్ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న, మల్లెవానికుంట తండా వాస్తవ్యులు అయినటువంటి రమావత్ శంకర్ నాయక్– బుజ్జి ఆహ్వానం మేరకు “రిసెప్షన్” వేడుకలో పాల్గొని వధూవరులు శివనాయక్ – అంజలిలను ఆశీర్వదించిన బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పాండన్న. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ కుమార్ రెడ్డి, అనుముల మండలం మాజీ వైస్ యంపిపి తిరుమలనాథ గుడి మాజీ చైర్మన్ బుర్రి రామిరెడ్డి, కోడుమూరు వెంకటరెడ్డి, రమావత్ నిరంజన్, రమావత్ నాగేంద్ర, రమావత్ రవి, రమావత్ లక్ష్మణ్, లక్ష్మణ్, రమావత్ బాబు, వంగాల భాస్కర్ రెడ్డి, పోలోజు రమేష్ చారి, అనుముల కోటేష్, షేక్ అబ్దుల్ కరీం, బుసిరెడ్డి మట్టారెడ్డి, చామల మధుసూదన్ రెడ్డి, గజ్జల శివారెడ్డి, గజ్జల నాగార్జున రెడ్డి మల్లెవానికుంట తండా ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# వృత్తిలో మరో గీత కార్మికుడు మృతి



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం చిన్న కందుకూరు గ్రామానికి చెందిన గీత కార్మికుడు నల్ల మాస శంకరయ్య 58 సంవత్సరాలు వృత్తిలో భాగంగా సోమవారం ఉదయం తాడిచెట్టు ఎక్కి కల్లు తియుచుండగా ప్రమాదవశాత్తు మోకుజారి కిందపడి అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. వారి మృతికి కల్లుగీత కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ తరపున సంతాపాన్ని తెలియజేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రభుత్వం ద్వారా రావాల్సిన ఏక్స్‌గ్రేషియా మంజూరు చేయాలని ఎక్సైజ్ ఉన్నత అధికారులను కోరుతున్నాము.

# అభివృద్ధి పై రీల్స్ తీసి సోషల్ మీడియా ద్వారా ప్రజలకు వివరించాలి

కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రతి ఒక్కరు సోషల్ మీడియా చూసే విధంగా పనిచేయాలని ముఖ్యంగా సోషల్ మీడియాలో మహిళా వారియర్స్ సంఖ్య ను పెంచాలని భారీ నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి నలమాధ ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశించారు. సోమవారం కోదాడ లో కాశీనాథం మినీ ఫంక్షన్ హాల్ లో జరిగిన కోదాడ హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా వారియర్స్ సమావేశంలో మంత్రి మాట్లాడారు. కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాలలో హాస్పిటల్స్, రోడ్లు,లిఫ్ట్ ఇరిగేషన్లు ద్వారా ఆయకట్టుకి సాగు నీరు అందించటం, ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ కళాశాలల నిర్మాణం, ఐటిఐ, జవహర్ నవోదయ విద్యాలయం, ఇంటి గ్రేటెడ్ స్కూల్స్, లాంటి అభివృద్ధి కార్యక్రమాలు ద్వారా “నాడు ఎలా ఉండే - నేడు ఎలా మారే “అనే వాటిపై ప్రతి ఒక్కరూ దృష్టి పెట్టి ప్రజలను ఆకర్షించే విధంగా పోస్టులు, రీల్స్ తయారు చేసి ప్రజలకు చేరే విధంగా సోషల్ మీడియాను ఉపయోగించుకోవాలని సూచించారు. సోషల్ మీడియా వారియర్స్ అందరూ ఫేస్ బుక్,ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్, బ్రాడ్ కాస్టింగ్ గ్రూపులు, వాట్సాప్ ఛానల్ కలిగి ఉండాలన్నారు. నాతో పాటు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్టాగ్రామ్ ప్రతి ఒక్కరు అనుచరించాలని, ప్రతి పోస్ట్‌కి లైక్, కామెంట్, షేర్ చేయాలని అన్నారు. మంచిగా పని చేసిన సోషల్ మీడియా వారియర్స్ కు సంపూర్ణ గౌరవం,గుర్తింపు,మర్యాదతో పాటు సహాయం చేయడం జరుగుతుందని ప్రతినెల సోషల్ మీడియా వారియర్స్ తో మీటింగ్ నిర్వహించి కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో మంచిగా పనిచేసిన పదిమందికి ప్రశంసా పత్రంతోపాటు, అన్ని విధాల సహాయం చేస్తానని మంత్రి తెలిపారు. మీకు ఏదైనా సమస్య ఉంటే నా వాట్సాప్ నెంబర్ 70368 36869 నెంబర్ కు మెసేజ్ పంపాలని, అలాగే సోషల్ మీడియాకు కో ఆర్డినేటర్ గా శ్రీధర్ రామస్వామి పనిచేస్తున్నారన్నారు. మీకు ఏమైనా సమస్య తలెత్తితే అతనికితెలియజేయాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో పాటు, తటస్థఓటర్లు,స్వయం సహాయక సంఘాల మహిళలతో వాట్సప్ గ్రూప్స్, బ్రాడ్ కాస్ట్ గ్రూప్స్,ఛానల్ క్రియేట్ చేసి వారికి మన పోస్టులు చేరే విధంగా చూడాలని సోషల్ మీడియా వారియర్స్‌కు సూచించారు. అదేవిధంగా తప్పుడు ప్రచారం చేస్తున్న వారిని వెంటనే ఖండించి తగిన గుణపాఠం చెప్పే విధంగా నిజమైన సమాచారంతో పోస్టులు చేయాలని సూచించారు. ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలు, కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాలలో అభివృద్ధి పనులపై పార్టీ కార్యకర్తలను కాక న్యూట్రల్ ఓటర్లను కలిసి వారి అభిప్రాయం తెలుసుకొని పోస్ట్ చేయాలని సూచించారు. ఉద్యోగం చేసుకుంటూ, చదువుకుంటూ, వ్యవసాయం చేసుకుంటూ రోజుకి ఒక గంట చొప్పున సమయం సోషల్ మీడియాకు కేటాయించాలని, ఆసక్తి, సమయం ఉన్న ప్రతి ఒక్కరు సోషల్ మీడియా వారియర్ గా పని చేయాలన్నారు. కోదాడ, హుజూర్ నగర్ నియోజకవర్గాల్ల 600 పోలింగ్ బూతులు ఉన్నాయని, బూతుకి ఒకరు చొప్పున 600 మంది సోషల్ మీడియా వారియర్స్ ని ఏర్పాటు చేయాలని, అదేవిధంగా పెద్ద ఎత్తున మహిళలు కూడా సోషల్ మీడియా వారియర్స్‌గా పని చేసేలా చూడాలని ఆదేశించారు. సెప్టెంబర్ 15 వ తారీకున ఇదే సమావేశ మందిరంలో సమావేశం నిర్వహించి మంచిగా పని చేసిన వారికి లామినేటెడ్ ఐడి కార్డ్స్‌తో పాటు అలాగే ప్రశంసా పత్రాలు కూడా ఇవ్వడం జరుగుతుందని ఈ సందర్భంగా మంత్రి అన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉత్తమ్ పద్మావతిల ఫేస్ బుక్, ట్విట్టర్, ఇన్ స్ట్రాగ్రామ్ ఫాలో కావడానికి వాటికి సంబంధించిన క్యూ ఆర్ కోడ్ ఉన్న పోస్టర్స్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సమావేశంలో సోషల్ మీడియా రాష్ట్ర కోఆర్డినేటర్ రామస్వామి, వరుణ్,సురేష్ కుమార్ పిసిసి మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ సర్పంచ్ పార సీతయ్య, బాల్ రెడ్డి, సుందరి వెంకటేశ్వర్లు తూమాటి నాగిరెడ్డి, రజనీకాంత్, పాలూరి సత్యనారాయణ తో పాటు రెండు నియోజకవర్గాల స్పెషల్ మీడియా వారియర్స్, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# వర్షాలకు గుంతలు పడిన రోడ్లకు మరమ్మతులు చేపట్టాలి

## సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యండి. జహంగీర్




భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : వర్షాలతో గుంతలు పడిన రోడ్లకు వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రయాణికుల ప్రాణాలను కాపాడాలని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యండి. జహంగీర్ అన్నారు. సోమారం భూదాన్‌పోచంపల్లి పట్టణంలోని జి.బి.ఆర్ ఫంక్షన్ హాల్‌లో సిపిఎం పోచంపల్లి పట్టణ, మండల మరియు బీబీనగర్ మండలాల పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులు జరుగగా క్లాసులకు ప్రారంభానికి ముందు సిపిఎం జెండాను మండల కార్యవర్గ సభ్యురాలు అందెల జ్యోతి ఆవిష్కరించగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహంగీర్ పాల్గొని మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఎడతెరిపిలేని వర్షాలతో పెద్ద ఎత్తున రోడ్లు మొత్తం దెబ్బతిని గుంతలు ఏర్పడి ప్రయాణికులు, వాహనదారులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రమాదాల గురవుతున్నారని అన్నారు. గత సంవత్సరము నుండి సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని అనేక పోరాటాలు ఆందోళన చేసిన ప్రభుత్వము పట్టించుకోలేదని విమర్శించారు. పోచంపల్లి నుండి పెద్దరావులపల్లి మీద భువనగిరికి వెళ్లే మార్గం పెద్ద ఎత్తున గుంతలు ఏర్పడి చెరువులను తలపిస్తూ ఎక్కడ గుంత ఉందో తెలియక అనేకమంది ప్రయాణికులు ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోవడం జరుగుతున్నాయని ఆవేదన వెలిబుచ్చారు. జిల్లాలో ప్రధాన మూసి కాలువ దాటడంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని బీబీనగర్ పోచంపల్లి మధ్యన రుద్రవెల్లి దగ్గర ఉన్న బ్రిడ్జి నిర్మాణంలో ప్రభుత్వము కాంట్రాక్టర్ అల్సత్వముందని దీనితో ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు. మరో ప్రాంతమైన భువనగిరి నుండి చౌటుప్పల్‌కు వెళ్లే సంగెం బ్రిడ్జి నిర్మాణం విషయంలో ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన నేటికీ పని మొదలు పెట్టకపోవడంతో చుట్టూ 20, 30 కిలోమీటర్లు ప్రయాణికులు తిరిగి రావాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఇప్పటికైనా కాలువల పైన బ్రిడ్జిల నిర్మాణం, గుంతలు పడ్డ రోడ్లకు మరమ్మతులు చేపట్టాలని, వివిధ గ్రామాల మధ్యన లింక్ రోడ్లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా స్థానిక సమస్యల పరిష్కారం కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోరుబాట కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మాజీ డివిజన్ కార్యదర్శి గూడూరు అంజిరెడ్డి, పోచంపల్లి మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, పట్టణ కార్యదర్శి దుబ్బాక జగన్, బీబీనగర్ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, పోచంపల్లి, బీబీనగర్ మండలాల కార్యదర్శి వర్గసభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, ప్రసాదం విష్ణు, యస్.డి ఉమర్, ఓవల్దాస్ సతీష్ పోచంపల్లి పట్టణ, మండల, బీబీనగర్ సంబంధించిన మండల కమిటీ సభ్యులు వద్దేపల్లి యాదగిరి, పత్తి బిక్షపతి, నెలి కంటి జంగయ్య, కోటా అశోక్, బుగ్గ లక్ష్మయ్య, పోన్నమోని కృష్ణ, బోయపల్లి పుష్పలత, గూడూరు రాంమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ జిల్లాలో యూరియాకు ఎలాంటి కొరతలేదు

*(మొదటిపేజీ తరువాయి)*

ఉండడం వల్ల రైతులు యూరియాను ఎక్కువగా వాడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రైతు భరోసా, రైతుబంధు తదితర అన్ని సౌకర్యాలను ముందే కల్పించడం జరుగుతున్నదని, యూరియా వల్ల చెడ్డ పేరు రావడానికి వీల్లేదని తెలిపారు. రానున్న 15 రోజులు జిల్లా కలెక్టర్లు యూరియా సరఫరా పై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని, ఎట్టి పరిస్థితిలో సమస్యలు రాకుండా చూసుకోవాలని, ఉన్న యూరియాను ఎక్కడ అవసరమో అక్కడ సరఫరా చేసే విధంగా ప్రణాళిక రూపొందించాలని, అంతేకాక రైతులు యూరియాను ఎక్కువ వాడకుండా ఎంత మోతాదులో వాడాలో అవగాహన కల్పించాలని చెప్పారు. ఆగస్టు నెల మొత్తం జిల్లా కలెక్టర్లు పూర్తిగా మనసుపెట్టి పని చేయాలని, ఎట్టి పరిస్థితులలో యూరియా ఇతర అవసరాలకు వాడకూడదని, ప్రత్యేకించి పరిశ్రమలలో యూరియా దుర్వినియోగం కాకుండా చూడాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్లు ,ఎస్పీ లపై ఉందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రఘునందన్ రావులు యూరియా పరిస్థితి పై జిల్లా కలెక్టర్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని చెప్పారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, జిల్లా మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు ఛాయాదేవి, జిల్లా సహకార అధికారి పత్యా నాయక్, తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

# విద్యార్థులలో సృజనాత్మకత, చురుకుదనం పెంపొందించిందుకే టిఎల్ఎం

- మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం
- పది ఉత్తమ బోధన అభ్యాసన సామాగ్రి టీచర్లకు ప్రశంసా పత్రాలు షీల్డ్‌లు అందజేత



మునుగోడు, మేజర్‌న్యూస్ : విద్యార్థులలో సృజనాత్మకత, చురుకుదనం పెంపొందించిందుకే బోధన అభ్యసన సామాగ్రి (టిఎల్ఎం) తోడ్పడుతుందని మండల విద్యాధికారి తలమల్ల మల్లేశం అన్నారు.సోమవారం మండల కేంద్రంలోనీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలి మెట్టు (ఎఫ్.ఎల్.ఎన్) కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని ప్రాథమిక ప్రాథమికోన్నత పాఠశాలలచే బోధన అభ్యాసన సామాగ్రి మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం వంటి అంశాలలో ప్రాథమిక స్థాయిలోనీ ప్రతి విద్యార్థి అర్థవంతంగా నేర్చుకునేలా బోధన అభ్యాసన సామాగ్రి ఉపయోగపడాలని కోరారు. విద్యార్థులు కనీస సామర్థ్యాలు సాధించేలా టిఎల్ఎం ఉండాలని, ఇక్కడ ప్రదర్శించిన బోధనా సామాగ్రి పాఠశాలలో తప్పకుండా అమలు చేయాలని తెలిపారు.ఈ మేళాలలో గెలుపు పొందిన పది ఉత్తమ బోధన అభ్యాసన సామాగ్రి టీచర్లకు ప్రశంసా పత్రం, షీల్డ్ ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మునుగోడు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బి.అంజయ్య, పలివెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తాళ్ళ శ్రీనివాస్, సజెక్ట్ ఆర్పీలు ఎం.మురళి, బి.నాగేశ్వర రావు, పి.వివేకానంద, డి.వెంకటేశ్వర్లు, ఎం.వెంకట్ రెడ్డి, ఎస్.మల్లయ్య, ఎం.లవకుమార్, జి.నరసింహ, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు యూసఫ్ పాషా,అన్నేపు రెడ్డి, గ్యార నరసింహ, పెరిక నరసింహ, రత్నయ్య, మురళి, వెంకట్ రెడ్డి, ఎమ్మార్సి సిబ్బంది సీఆర్పీలు జీ.సైదులు, ఏ.సతీష్, సి.హెచ్.నాగరాజు, జె.చంద్రమౌళి, వి.దివ్య తదితరులు పాల్గొన్నారు.

### భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో

# జిల్లా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు

యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. సోమవారం యాదగిరిగుట్ట మండలం మ్రగ్రిగూడెం-చొల్లేరు గ్రామాల మధ్య రోడ్డు పై నుండి పారుతున్న వరద ప్రవాహాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. వరద ప్రవాహం ఉన్నపుడు మర్రిగూడెం-చొల్లేరు రోడ్డు దాటితే ప్రమాదాలు జరుగుతాయ అని ముందస్తుగా రోడ్డుని మూసి వేయడం జరిగింది అన్నారు. వరద ప్రవాహం తగ్గగానే రోడ్డుని క్లీన్ చేసిన తర్వాత ప్రజలు వెళ్లాలన్నారు. రోడ్డు పై ప్రవాహం తగ్గే వరకు పంచాయతీ సెక్రటరీ, పోలీస్ సిబ్బంది పర్యవేక్షణ చేస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



# దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పేద విద్యార్థులు దాతలు అందించే సహకారాన్ని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని తమ్మర ప్రభుత్వ పాఠశాలలో ఆ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి మనవడి జన్మదినం సందర్భంగా పేద విద్యార్థులకు ఇంగ్లీష్ డిక్షనరీలు అందజేసి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్న వారు చాలామంది నేడు గొప్ప ప్రయోజకులు అయ్యారని విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు, ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సామాజిక సేవలో భాగంగా అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, కోదాడ యూనిట్ అధ్యక్షులు వేనేపల్లి శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి బోల్లు రాంబాబు, కార్యదర్శి కే విద్యాసాగర్ రావు, స్టేట్ కౌన్సిలర్ జగన్ మోహన్ రావు, రఘువర ప్రసాద్, గడ్డం నరసయ్య, హరిబాబు, ఖలీల్ అహ్మద్, శ్యాంసుందర్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం మహాపుణ్య కార్యం



మునగాల, మేజర్‌న్యూస్ : అన్ని దానాలలో కెల్లా అన్నదానం మహా పుణ్య కార్యం అని, పండుగలు ఉత్సవాలు జాతరల సందర్భంగా అలాంటి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని స్థానిక తహసీల్దార్ చంద్రశేఖర్, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని స్థానిక చెరువు గట్టు నందు మడేలేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాల సందర్భంగా, మునగాల గ్రామానికి చెందిన ఉత్తమ్ పద్మావతి యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు తొంగంటి వేలాద్రి హైమావతి దంపతుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని వారు ఈ సందర్భంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపమని కావున ప్రతి ఒక్కరం ఎదుటివారి ఆఖరి తీర్చేందుకు అన్నదానం నిర్వహించడం గొప్ప విషయం అని దేవాలయ ఉత్సవాల సందర్భంగా 1500 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన తొగంటి వేలాద్రి హైమావతి దంపతులను, మడేలేశ్వర స్వామి దేవాలయం కమిటీ సభ్యులను వారు ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో మునగాల పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, దేవాలయ విగ్రహాల దాత కందకట్ల శ్రీనివాసరావు, కమిటీ అధ్యక్షులు, తంగేళ్ల నాగేశ్వరరావు, ముక్కోళ్ల వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు రజక సంఘం సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# ప్రహరీ గోడ నిర్మాణానికి భూమిపూజ

చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల పట్టణంలోని భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం వారి స్థలంలో చుట్టూ ప్రహరీ గోడ నిర్మాణానికి సోమవారం సంఘం పెద్దలు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం బోర్ పాయింట్ మిషన్ ను ప్రారంభించారు. 60 ఫీట్లలో నీరు పడడంతో పద్మశాలి కుల



బాంధవులు సంతోషం వ్యక్తం చేశారు. దాతల సహకారంతో ప్రహరీ గోడ నిర్మాణాన్ని అతి తొందరలో పూర్తి చేయనున్నట్లు సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్లా మనోహర్, ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ సలహాదారులు జెల్లా సత్తయ్య, కోశాధికారి కుకుడాల గోవర్ధన్, సభ్యులు కుర్రే రవి, పున్న భూమయ్య, తడక మురళి, గంజి యాదగిరి, కస్తూరి కృష్ణమోహన్, గంజి అంజయ్య, రాపోలు లక్ష్మయ్య, మిర్యాల సత్యనారాయణ, గంజి యాదగిరి, సంగిశెట్టి మనోహర్, మిర్యాల హరికృష్ణ, గుజ్జరి యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీసీతాలమ్మ, మడేలేశ్వర, పోతురాజు

# స్వాముల విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవాలు





మునగాల, మేజర్‌న్యూస్ : మునగాల మండల కేంద్రంలోని చెరువుగట్టు నందు మునగాల గ్రామ రజక సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన మడేలేశ్వర స్వామి దేవాలయం నందు మూడవరోజు సోమవారం శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ గర్భగుడిలో గ్రామ పురోహితులు వారణాసి బుచ్చి రామయ్య శాస్త్రి, వారణాసి కిషోర్ శాస్త్రిల ఆధ్వర్యంలో పలువురు పురోహితులు శ్రీ సీతాలమ్మ మడేలేశ్వర పోతురాజుల విగ్రహాలను సుముహూర్త కాలంలో, వేదమంత్రాలతో సన్నాయి మేళతాళాల నడుమ ప్రతిష్టాపన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు, అనంతరం గ్రామంలోని రజకులు దేవాలయం నందు శ్రీ సీతాలమ్మ, మడేలేశ్వర, పోతురాజు స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

***<u>మడేలేశ్వర స్వామిని దర్శించుకున్న చాకలి ఐలమ్మ మనవడు, మనవరాలు</u>***

మండల కేంద్రంలో గత మూడు రోజులుగా విగ్రహ ప్రతిష్టాపన ఉత్సవాలు నిర్వహిస్తున్న మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని సోమవారం విగ్రహ ప్రతిష్టాపన అనంతరం తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ మనవడు చిట్యాల సంపత్, మనవరాలు చిట్యాల శ్వేత దర్శించుకుని మడేలేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రజకులు ఐక్యతతో నూతనంగా మడేలేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మించి గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహిస్తూ నేడు విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు ఘనంగా నిర్వహించడం ఈ కార్యక్రమానికి తాము హాజరు కావడం ఆనందదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ సీతాలమ్మ, మడేలేశ్వర స్వామి విగ్రహాల దాత రజక రత్న కందకట్ల శ్రీనివాసరావు, దేవాలయ కమిటీ అధ్యక్షులు తంగెళ్ల నాగేశ్వరరావు, దేవాలయ నిర్మాణ కమిటీ సభ్యులు, రజక సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అలుగు పారుతున్న చెరువును సందర్శించిన మాజీ ప్రభుత్వ విప్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : సోమవారం మోటకొండూరు చెరువు అలుగు పారుతున్న సందర్భంగా రైతులతో కలిసి సందర్శించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు శ్రీమతి లిగొంగిడి సునీత మహేందర్ రెడ్డి బిఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు సహకారంతో, మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి వీరి చొరవతో 2.50 కోట్ల రూపాయలు మిషన్ కాకతీయ నిధుల ద్వారా పునర్జీవింపజేసిన సందర్భంగా వీరికి ధన్యవాదాలు తెలుపుతూ, అలుగు పారుతున్న మోటకొండురు చెరువు వద్ద గంగమ్మ తల్లికి పూజలు చేసి కేసీఆర్ వీరికి ధన్యవాదాలు తెలిపిన రైతులు, బిఆర్ఎస్ నాయకులు, చుట్టు పక్కన గ్రామాల రైతులు అలుగు పారుతున్న దృశ్యాన్ని చూసి మురిసిపోతున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు భూమండ్ల ఐలయ్య, పన్నాల అంజిరెడ్డి, సిరబోయిన నర్సింగ్ యాదవ్, మల్గ గౌరయ్య, భూమండ్ల సుధీర్, బొబ్బలి యాది రెడ్డి, బోట్ల నరసింహ, ఎండి బురాన్, భూమండ్ల యాదయ్య, జివిలిపల్లి వెంకటేష్, నల్ల జాంగిర్, బొట్ల ప్రశాంత్, వంగపల్లి సురేష్, భూమండ్ల బీరయ్య, మోకాల అనంతరెడ్డి, బుగ్గ బాలరాజ్, బోలగాని లక్ష్మీనారాయణ, పైళ్ళ పాండురంగారెడ్డి, సీసా ఇస్తారి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# శివాలయంలో స్పటిక లింగానికి పూజలు



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : యాదాద్రి అనుబంధ ఆలయం శివాలయంలో శ్రీ పర్వత వర్ధిని రామలింగేశ్వరుని ఆలయంలో సోమవారం పురస్కరించుకొని ప్రత్యేక పూజలు. యాదాద్రి శ్రీలక్ష్మీ నారసింహ స్వామి వారి ఆలయంలో నిత్య పూజలు కొనసాగుతున్నాయి. యాదాద్రి కొండ పై అనుబంధ దేవాలయం శివాలయంలో పర్వత వర్ధిని శ్రీ రామలింగేశ్వరుడుకి అర్చకులు రుద్రాభిషేకం, రుద్ర హెూమం ప్రత్యేక పూజలు చేశారు. పార్వతీ దేవిని కొలుస్తూ శివాలయం ప్రధాన అర్చకులు ఆధ్వర్యంలోని అర్చకులు కుంకుమార్చన జరిపారు. ఉదయం, శివునికి అభిషేక పూజలు నిర్వహించారు. వివిధ రకాల పూలతో బిల్వ పత్రాలతో, ప్రత్యేకంగా అలంకరించి, స్వామి వారిని ఆరాధించారు, వేద మంత్రోచ్చారణ చేత ప్రత్యేక మంగళ హారతులతో స్వామి వారిని కొలిచారు. స్వామి వారిని భక్తులకు దర్శింపచేశారు.

# బోనమెత్తిన కుంభం శ్వేత దేవాలయంలో ప్రత్యేక పూజలు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : చింతపల్లి మండలం కురుమేడు గ్రామంలో కాటమయ్య బోనాలు గౌడ సోదరులు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎంపిటిసి కుంభం శ్వేతా శ్రీశైలం గౌడ్, బోనమెత్తి, దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు, గౌడ సోదరులు, వివిధ పార్టీల నాయకులు, కమిటీ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సర్దార్ సర్వాయి పాపన్నకు ఘనంగా నివాళులు



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన యోధుడు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి సందర్భంగా పట్టణంలోని వారి విగ్రహం వద్ద మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి ఘనంగా వారి జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం మొగలాయుల పై పోరాడిన యోధు లు మొగలయుల కాలంలో నిమ్న కులంలో పుట్టి గోల్కొండ కోటకు రాజు అయిన ఘనత మొట్టమొదట వారికే దక్కింది అని అన్నారు. ఛత్రపతి శివాజీ లాగా మన తెలంగాణలో మొగలాయులకు ఎదురు తిరిగిన వీరుడు పాపన్న గౌడ్, ఐనప్పటికీ చరిత్రలో వారికి అంతటి గుర్తింపు రాకపోవడం బాధాకరం అని అన్నారు. ఇలాంటి మహనీయుని ఘనతను భావి తరాలకు తెలియజేయాల్సిన బాధ్యత మనందరిది అని అన్నారు. అలాంటి మహా వీరుడి జయంతి సందర్భంగా వారికి నివాళులు అర్పించడం చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

మిర్యాలగూడ పట్టణంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి



పాపన్న గౌడ్ 375వ జయంతి కార్యక్రమాన్ని పెద్ద శ్రీనివాస్ గౌడ్, గుండు శ్రీరాములు గౌడ్ అధ్యక్షతన జరిపించడంలో భాగంగా ఆహ్వానితులుగా బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్, బీసీ జేఏసీ కో కన్వీనర్ చేగొండి మురళి యాదవ్ సర్దార్ సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా మాట్లాడుతూ అన్ని సామాజిక సంఘాల నాయకులు ఘనంగా నివాళులర్పించారు. పాపన్న గురించి మాట్లాడుతూ 300 సంవత్సరాల క్రితమే దోపిడి వర్గాలను అణిచి వేసి ఎదిరించి రాజ్యాన్ని స్థాపించారు అలాంటి మహానుభావులు అన్ని కులాలకు సంబంధించిన విగ్రహాలకు మిర్యాలగూడ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో ఏరియా హాస్పిటల్ పక్కన మహాత్మ జ్యోతిబా పూలే బీసీ భవనంలో జయంతి వర్ధంతి కార్యక్రమాలు జరుపుతూ అన్ని కులాలకు సంబంధించిన చరిత్ర గల మహానుభావుల వారి కార్యక్రమంలో మిర్యాలగూడ బీసీ జేఏసీ పాల్గొంటుందని పత్రికా ద్వారా తెలియజేశారు సర్దార్ సర్వాయి పాపన్న జయంతి కార్యక్రమంలో భాగంగా, ఈశ్వరాచారి, మహేష్ గౌడ్, తోట వెంకటేశ్వర్లు, సామాజికవేత్త డాక్టర్ రాజు, బాసాని గిరి, దైద సత్యం, దుర్గయ్య, రవి నాయక్, బడుగు బలహీన వర్గాల నాయకులు, ఉద్యోగ సంఘ నాయకులు, తదితరులు ఘనంగా నివాళులర్పించారు.



**మోత్కూర్ :** మోత్కూర్ పట్టణ కేంద్రంలో మండల గౌడ కమిటీ ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ మండల అధ్యక్షుడు బీసు సత్యం గౌడ్ మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న బహుజనుల ఆరాధ్యదైవం మాత్రమే కాదని, తొలి బహుజన విప్లవ వీరుడని ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మండల కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ తండ సత్తయ్య గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి రాచకొండ బాలరాజు గౌడ్, కమిటీ సభ్యులు ఆకుల శ్రీనివాస్, మొరిగాల రాజయ్య గౌడ్, మాజీ సర్పంచ్ సుదగాని పాండు గౌడ్, బత్తిని నర్సింహా గౌడ్, కీసర అంజయ్య గౌడ్, బుర్ర క్రిష్ణ గౌడ్, ఎడ్ల చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

**రాజపేట :** మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో సోమవారం సర్దార్



సర్వాయి పాపన్న 375వ జయంతి వేడుకలను గీత కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.రాజపేట మండల కేంద్రం గాంధీ చౌరస్తా వద్ద మండల కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నెమిల మహేందర్ గౌడ్ మాట్లాడుతూ పోరాటయోధుడు సర్వాయి పాపన్న ఆశయాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు,మాజీ ఎంపీపీ గోపగాని బాలమణి గౌడ్, నెమిల కేదారి గౌడ్, మాజీ సర్పంచ్ బొంగొని ఉప్పలయ్య గౌడ్, కల్లుగీత కార్మిక సంఘ మండల కమిటీ, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

**చింతపల్లి :** శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజు 375వ జయంతిని




కురుమేడు ఎక్స్ రోడ్‌లో ఉన్నటువంటి సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద చింతపల్లి మండల కల్లుగీత వృత్తిదారుల సమన్వయ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. వివిధ పార్టీల నాయకులు, కల్లుగీత వృత్తిదారుల సంఘం మండల అధ్యక్షుడు అనంతుల వెంకటయ్య గౌడ్, కుంభం శ్రీశైలం గౌడ్, రాటకొండ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి జటావత్ హరినాయక్, కేతావత్ కిషన్ గౌడ సంఘం సభ్యులు తదితరులు ఉన్నారు. అదేవిధంగా తక్కలపల్లి గ్రామంలో మరియు మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

**బొమ్మలరామారం :** మండల కేంద్రంలో సర్వాయి పాపన జయంతి సోమవారం




ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలు సమర్పించి అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ సంధర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న గౌడ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్వాయి పాపన్న తెలంగాణ చరిత్రలో ప్రముఖ ప్రజానాయకుడన్నారు. వరంగల్ జిల్లాలో కురివికొండ గ్రామంలో పాపన్న జన్మించారు. ఆయన పోరాటం ప్రధానంగా సామాజిక న్యాయం, సమానత్వం, అణచివేతకు వ్యతిరేకంగా సాగిందని తెలిపారు. తెలంగాణ స్వాతంత్ర్య పోరాట చరిత్రలో సర్వాయి పాపన్న ఒక ప్రేరణాత్మక వ్యక్తి , అతని ఆశయ సాధనకు ఎల్లవేళలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలగొని వెంకటేష్ గౌడ్, రాంపల్లి మహేష్ గౌడ్, మచ్చ శ్రీనావాస్ గౌడ్, కట్ట శ్రీకాంత్ గౌడ్, బండి సత్యనారాయణ, పోలగొని కర్ణాకర్, రాంపల్లి అశోక్, గుండ్లపల్లి వెంకటేష్, బండి వెంకటేష్ పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్‌రూరల్ :** పట్టణంలో సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని ఐఎన్‌టియూసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్నగౌడ్; మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్ రావులు అన్నారు.సోమవారం స్థానిక మటన్ మార్కెట్ సమీపంలోని గౌడ్స్ బజార్‌లో పట్టణ గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపుదాసు కృష్ణగౌడ్ అధ్యక్షతన సర్ధార్ సర్వాయి సాపన్నగౌడ్ 375 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా వారు పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు.అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ తొలి రాజు, బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు,మొగలాయిలను గడగడ లాడించిన వీరుడు పాపన్న గౌడ్ అని కొని యాడారు.కార్యక్రమంలో నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులుషేక్ సైదా, కోల మట్టయ్య, బంటు సైదులు,బత్తిని సత్యనారాయణ,కోడి ఉపేందర్, మేకపోతుల వీరబాబు, కుక్కడపు నరేష్, కారింగుల వెంకటేశ్వర్లు, బాలబోయిన సత్యనారాయణ, దొంతగాని సత్యనారాయణ, బత్తిని నాగరాజు, సైదులుగౌడ్, కోలా మల్లేష్, గీత కార్మికులు పాల్గొన్నారు.

**తిరుమలగిరి :** సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి వేడుకలు తిరుమ



లగిరి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం గౌడ్ సంఘం నాయకులు మాట్లాడుతూ సర్దార్ సర్వాయి పాపన్న ఆశయలను సాధిస్తాం అని తెలిపారు. తిరుమలగిరి చౌరస్తాలో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. బహుజన రాజ్యఅధికారం కోసం బహుజనులంతా ఏకం కావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాంచంద్రయ్య గౌడ్, రాము గౌడ్, రాంమూర్తి గౌడ్, సంపత్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్, సాయిగౌడ్, వేణు గౌడ్, గౌడ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బీబీనగర్ :** బహుజన రాజ్యాధికార పోరాట యోధుడు మొగలాయి దౌర్జన్యాలను



ఎదురించి తెలంగాణ ప్రాంతాన్ని కాపాడిని వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని బీఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు పచ్చిమట్ల వంశీ గౌడ్ అన్నారు.సోమవారం సర్వాయి పాపన్న 375వ జయంతి పురష్కరించుకొని మండలంలోని మహావపూర్‌లో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వంశీ గౌడ్ మాట్లాడుత పీడిత జనుల కోసం, బహుజనుల ఆత్మగౌరవం కోసం తన సర్వస్వాన్ని ధారబోసిన మహాయోధుడు పాపన్న అని నిరంకుశ పాలనకు ఎదురొడ్డి,అణగారిని వర్గాల అభ్యున్నతికి పాటుపడిన గొప్ప వ్యక్తి పాపన్న అన్నారు.సర్దార్ సర్వాయి పాపన్న ఆశయసాధనకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలోపంచాయతీ కార్యదర్శి మహాదేవి, గ్రామపెద్దలు దండెం ప్రభాకర్, మూలస్వామి గౌడ్, చెవుల సత్తిరెడ్డి, మునిగాల సంజీవ తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1వ తేదీన ఇందిపార్కులో జరిగే

# మహాధర్నాను విజయవంతం చేయాలి

మేళ్లచెర్వు, మేజర్‌న్యూస్: ఉద్యోగస్తులకు శాపంగా మారిన నూతన పెన్షన్ విధానా లైన సిపిఎస్, ఓపిఎస్ విధానాలను రద్దు చేసి పాత పెన్షన్ విధానంను పునరుద్దరించే ఉద్దేశంతో పిఆర్టీయూ టిఎస్ రాష్ట్ర సంఘం ఆధ్వర్యంలో పెన్షన్ విద్రోహ దినమైన సెప్టెంబర్ 1న ఛలో హైదరాబాద్‌కు పిలుపు నిచ్చినట్లు పిఆర్టీయూ సంఘం నాయకులు తెలిపారు. సోమవారం పిఆర్టీయూటిఎస్ మండల శాఖ వివిధ ప్రభుత్వ పాఠశాలల్లో మహాధర్నా పోస్టర్‌ను నాయకులు సంఘ సభ్యులతో కలిసి ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు పీఆర్టీయూ సంఘ నాయకులు మాట్లాడుతూ సెప్టెంబర్ 1వ తేదీన హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద జరిగే మహాధర్నాలో అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో వెంకటరెడ్డి,మాజీ పీఏసీ నారపరెడ్డి, పిఆర్టీయూ ప్రధాన కార్యదర్శి కోటేశ్వరరావు, కార్యదర్శి రవికుమార్, సీనియర్ సభ్యులు నరసింహారావు, ఉపాధ్యాయులు రషీద్,మోహన్‌లాల్, రమాదేవి పాల్గొన్నారు.



## ఘనంగా ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు



మునుగోడు, మేజర్‌న్యూస్ : నల్గొండ జిల్లా ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలను సోమవారం మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చండూరు మార్కెట్ చైర్మన్ దోటి నారాయణ,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాల్వాయి చెన్నారెడ్డి, మునుగోడు పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,మాజీ కో ఆప్షన్ సభ్యులు ఎండి అన్వర్, మాజీ ఎంపిటిసి పందుల భాస్కర్,మాజీ సర్పంచులు జాల వెంకటేశ్వర్లు నడింపల్లి యాదగిరి,పతంగి స్వామి, నకిరికంటి యాదయ్య, గురిజ నరసింహ, జెనిగల ముత్యాలు, వనం యాదయ్య,దండు లింగస్వామి పాల్గొన్నారు.

## శివాలయంలో ప్రత్యేక పూజలు



చింతపల్లి, మేజర్‌న్యూస్ : శ్రావణమాసం సందర్భంగా సోమవారం మాల్ విటి నగర్ రామలింగేశ్వర స్వామి దేవాల యంలో పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివయ్యను ప్రత్యేకంగా పూజించి అభిషేకించి ప్రత్యేకంగా అలంకరించారు. పూజారి శ్రీకాంత్ శర్మ, తదితరులు పాల్గొన్నారు.

## వరద కాలువకు రిపేర్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే



హాలియా, మేజర్‌న్యూస్ : అనుముల మండలం అనుముల గ్రామం నాగార్జున సాగర్ అభివృద్ధి ప్రదాత మాజీ సిఎల్‌పి కుందూరు జానారెడ్డి పెద్దవూర, అనుముల మండలాలకు సంబంధించిన వరద కాలువకు చెందిన డి8 కాలువలని, దానికి సంబంధించిన తూములని, కాలువకు సంబంధించిన రిపేర్లని పర్యవేక్షిస్తూ, అధికారులకు తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాలియా మున్సిపల్‌లో మాజీ ఫ్లోర్ లీడర్ చింతల చంద్రారెడ్డి, చందా కోటిరెడ్డి, గోవర్ధన్ రెడ్డి, నీలయ్య, సంజీవరెడ్డి, భాస్కర్ రెడ్డి అధికారులు డిఈ, జేఈ, రైతులు పాల్గొన్నారు.

## మండలంలో భారీ వర్షం

బొమ్మలరామారం, మేజర్‌న్యూస్ : మండలంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షానికి చెఱులు అలుగుపోస్తున్నాయి, సోలిపేట, మల్యాల, వివిధ గ్రామాలలో చెఱువులు అలుగులు పోస్తున్నాయి. షామీర్‌పేట వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో మునీరాబాద్ గ్రామానికి రాకపోకలు బంద్ అయ్యాయి. చాలా కాలం తరువాత వాగులు, వంకలు ఉప్పొంగడంతో మండల ప్రజల ఆనందానికి హద్దులు లేకుండాపోయాయి.

## ప్రతి ఎక రానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తా

### – రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్ రూరల్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గంలో ప్రతి ఎకరానికి సాగునీరు అందించి సస్యశ్యామలం చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణలో రూ.7.99 కోట్ల వ్యయంతో నిర్మించనున్న నీటిపారుదలశాఖ సమీకృత డివిజన్ కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ ఇరిగేషన్ శాఖలో సంస్కరణలు తెచ్చామని, ఇందులో భాగంగా గతంలో ఎప్పుడు లేని విధంగా 1100 మంది ఏఈలను, 1800 మంది లష్కర్లను నియమించడం జరిగిందని తెలిపారు. ఇరిగేషన్‌శాఖలో నమూనా మార్పులు తెచ్చి రైతులకు మెరుగైన సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు.నీటిపారుదల డివిజన్ పునర్ వ్యవస్థీకరణ సమయంలో నీటిపారుదల డివిజన్ నం.3పరిధిలో ఉన్న ఇరిగేషన్ సబ్ డివిజన్ నం. 2,3,4 సబ్ డివిజన్‌ల కార్యాలయాలు కలిపి హుజూర్‌నగర్ ప్రధాన కార్యాలయంగా ఏర్పడ్డాయని, సబ్ డివిజన్‌ల కార్యాలయంతో పాటు డివిజన్ కార్యాలయం 2021 నుండి అద్దె ప్రాతిపదికన ప్రైవేట్ భవనాల్లో పనిచేస్తున్నాయని తెలిపారు. నీటిపారుదల సర్కిల్ కోదాడ నియోజకవర్గ పరిధిలో 2,29,961 ఎక రాలు, హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని 1,50,181 ఎకరాలు ఆయకట్టుతో కూడిన నాగార్జునసాగర్ గ్రావిటీ కాలువలు,ఎత్తిపోతల పథకాల నీటిపారుదల సౌకర్యాలను ఈ కార్యాలయం చూసుకుంటుందని అదే విధంగా కోదాడ సర్కిల్ పరిధిలోని 258 ఎంఐ ట్యాంకులలో 149 ఎంఐ ట్యాంకులను కూడా చూసుకుంటుందని తెలిపారు. రూ.7.99 కోట్లతో డివిజన్ కార్యాలయాన్ని,జిప్లస్ 2 పద్ధతిలో,21900 చదరపు అడుగులతో నిర్మించడం జరుగుతుందని 6 నెలల్లో నిర్మాణం పూర్తిచేసి మౌళిక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఆయన అన్నారు.పాలకవీడు మండలం గుండెబోయినగూడెంలో కృష్ణానదిపై జవహర్ జాన్‌పహడ్ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా గుండె బోయిన గూడెం,జానపాడ్, అలింగాపురం, బొత్తలపాలెం,కోమటికుంట,మీగ డంపాడు తండా, చెరువు తండా,రాఘవాపురం,యల్లాపురం, సజ్జాపురం,నాగిరెడ్డిగూడెం పరిధిలో 10వేల ఎకరాలకు సాగునీరు అందించడం జరుగుతుందని అన్నారు. మండలంలో బెట్టెతండా గ్రామం వద్ద లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా రూ.33.83 కోట్లతో బెట్టెతండా, పాడే తండా, సజ్జాపురం గ్రామాల పరిధిలో 2041 ఎకరాలకు సాగునీరు అందిస్తామని, రూ.10.23 కోట్లతో చెక్‌డ్యాం నిర్మిస్తునామని అన్నారు. చింతలపాలెం మండల నక్కగూడెం వద్ద నక్క గూడెం లిఫ్ట్ ఇరిగేషన్ నిర్మించడం ద్వారా రూ.37.70కోట్లతో కిష్టాపురం,చింత్రియాల, నక్కగూడెం పరిధిలో 3200 ఎకరాలకు నీరు అందిస్తామన్నారు.చింతలపాలెం మండలం బుగ్గమాధవరం పులిచింతల ప్రాజెక్టులో విద్యుత్ తయారు చేసి వృధాగా సముద్రంలో కలిసే నీరు ద్వారా చింతలపాలెం, మేళ్లచెర్వు,కోదాడ, చిలుకూరు.హుజూర్‌నగర్ మండలాల పరిధిలోని గ్రామాలలో 14,100 ఎకరాలకు సాగునీరు అందించేందుకు రూ.394.10 కోట్లతో రాజీవ్‌గాంధీ లిఫ్ట్ ఇరిగేషన్‌ను నిర్మిస్తున్నామని అన్నారు.అతి తక్కువ ఖర్చుతో లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు నిర్మించి ఎక్కువ ఆయకట్టుకు సాగు నీరు అందించేందుకు కృషి చేస్తున్నామని,అతి త్వరలో ఈ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తి అవుతాయని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఇరిగేషన్ ఎస్ఈ నాగభూషణరావు, ఈఈ రామకిషోర్, సత్యనారాయణ, తహసీల్దార్ నాగార్జునరెడ్డి, ఏఈలు, అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తా

### – రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్ః నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులు నింపి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు



శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. రూ.3 కోట్ల 60 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఓపి బ్లాక్ నూతన విభాగం, ధోబీఘాట్, పార్కింగ్ షెడ్లకు శంకుస్థాపన చేశారు. రూ.కోటి 25 లక్షల రూపాయల వ్యయంతో ఆస్పత్రిలో నిర్మించిన డయాలసిస్ రక్త నిధి కేంద్రాలను ప్రారంభించారు. మూడు కోట్ల వ్యయంతో ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన సిటీ స్కాన్ మిషన్‌ను మంత్రి ఉత్తమ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నిరుపేదల ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ, బీసీ వర్గాల ప్రజలకు విలువైన వైద్య సౌకర్యాలను ప్రభుత్వం ద్వారా అందించేం దుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ధనవంతుడు ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకుంటా డని, నిరుపేదలకు ప్రభుత్వం ద్వారా మెరుగైన వైద్య సేవలు అందించడం తమ బాధ్యతని తెలిపార. ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానన్నారు. గతంలో కేవలం చిన్న ఆసుపత్రి మాత్రమే ఉన్నదని తాను శాసనసభ్యునిగా ఉన్న సమయంలోనే మాజీ సిఎం రోశయ్యతో మాట్లాడి వంద పడకల ఆసుపత్రిని మంజూరు చేయించిన విషయాన్ని మంత్రి గుర్తు చేశారు. నియోజక వర్గంలో వైద్య సదుపాయాల మెరుగునకు తాను తపస్సులా యజ్ఞం చేస్తున్నాని అన్నారు. నియోజకవర్గంలో విద్య,వైద్యం,తాగునీరు. సాగునీరు, విద్యుత్ రహదారులతో ప్రగతి సాధిస్తున్నామని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఏడున్నర కోట్ల రూపాయలతో జూనియర్ కళాశాల భవనాన్ని, నాలుగున్న కోట్లతో డిగ్రీ కళాశాల భవనాలు మంజూరు కాగా నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. గుట్ట వద్ద 2160 సింగిల్‌బెడ్ రూం ఇండ్లు నిర్మించామని, నియోజకవర్గంలో నూతన రహదారులు మంజూరు చేయించామని, కృష్ణా, మూసి నదులపై కొత్త లిఫ్టుల మంజూరీతో పాటు పాత వాటిని పటిష్టం చేస్తున్నామని ఈ పనులన్ని కొనసాగుతున్నాయని తెలిపారు. మెరుగైన విద్యుత్ కోసం కొత్త సబ్‌స్టేషన్‌ల మంజూరుతో పాటు పాత వాటిని పటిష్టం చేస్తున్నామని తెలిపారు. నియోజక వర్గానికి ఐటిఐతో అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ కేంద్రాన్ని మంజూరు చేయించామని, నాలుగు కోట్ల రూపాయలతో కొత్త బస్టాండ్‌ను మంజూరు చేయించానని తెలిపారు. గరిడేపల్లిలో రూ.250 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రెటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను మంజూరు చేయించా మని,మట్టపల్లి,జాన్‌పహడ్ పుణ్య క్షేత్రాలకు పెద్ద ఎత్తున నిధులు తీసుకవచ్చి అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు.రూ.50 లక్షల రూపాయలతో గుట్ట వద్ద క్రిస్టియన్ బరియల్ గ్రౌండ్ మంజూరు చేయడం జరిగిందని, గరిడేపల్లిలో సైతం మంజూరు చేయించామని,గుట్ట వద్దకు రహదారి నిర్మాణానికి రూ.10 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్‌గా నిలపాలన్నదే తన తపనని చెప్పారు. నియోజకవర్గ ప్రజల జీవితాలలో వెలుగులు నింపి వారి జీవన ప్రమాణాలు మెరుగుపరిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. మంత్రి డిఎంహెచ్‌వో డాక్టర్ చంద్రశేఖర్, డిసిహెచ్‌ఎస్ డాక్టర్ వెంకటేశ్వర్లు, డిప్యూటి డిఎంహెచ్‌వో జయమనోహరి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర ప్రవీణ్, గైనకాలజిస్ట్ వనజ, ఆస్పత్రి వైద్యులు,సిబ్బంది, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిత్యవసరాల పంపిణీ

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్ః లయన్స్ క్లబ్ నేరేడుచర్ల వారి ఆధ్వర్యంలో మండంలోని రోళ్లవారిగూడెంకు చెందిన ఒంటరి మహిళ అయిన షేక్ నన్నేబికి ఒక నెల రోజులకు అవసరమగు నిత్యవసర సరుకులు,కూరగాయలను అందచేశారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు గుండ్రెడ్డి సైదిరెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ నిరుపేద కుటుంబాలకు ఆసరాగా క్లబ్ సహాకారాన్ని ఇస్తుందని తెలియజేశారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు చిత్రం విశ్వనాథ్, మచ్చ నరసింహా, గ్రామప్రజలు పాల్గొన్నారు.



# తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తుంది

## – రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



హుజూర్‌నగర్‌రూరల్,మేజర్‌న్యూస్‌: డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ చూపిన బాటలోనే తెలంగాణ ప్రభుత్వం సామాజిక న్యాయం వైపు అడుగులు వేస్తుందని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం డివిజన్ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల ఆధ్వర్యంలో డివిజన్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద రాజ్యాంగం రాసిన వ్యక్తి, సామాజిక న్యాయం కోసం కృషి చేసిన గొప్ప సంస్కర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. విద్యుత్‌శాఖ ద్వారా 24 గంటలు వ్యవసాయానికి ఉచిత విద్యుత్, గృహ అవసరాలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందించేందుకు టిజి ట్రాన్స్‌కో,జెన్‌కో,విద్యుత్‌శాఖ డిస్కంను ఉద్యోగులు ఎంతగానో కృషి చేస్తున్నారని వారందరికి అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌ఈ ఫ్రాంక్లిన్, డిఈ వెంకటప్పయ్య, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలి

## – మాజీ ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్



గరిడేపల్లి,మేజర్‌న్యూస్‌: ముత్యాలమ్మ తల్లి దీవెనలు ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ అన్నారు. సోమవారం మండల కేంద్ర ంలో ఆమె ముత్యాలమ్మ గుడిలో బోనాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముత్యాలమ్మ దీవెనలతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, రైతులు పాడి పంటలతో, సుఖసంతోషాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని, అమ్మవారి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని కోరారు. గ్రామంలోని మహిళలు పెద్ద ఎత్తున బోనాలతో ఊరేగింపు నిర్వహించి ముత్యాలమ్మ తల్లికి మొక్కులు సమర్పించారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు, మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం

నేరేడుచర్ల,మేజర్‌న్యూస్‌:మున్సిపాలిటి పరిధిలో చేపడుతున్న వందరోజుల ప్రణాళిక కార్యక్రమం సోమవారం 78వ రోజుకు చేరింది. మున్సిపాలిటి పరిధిలోని 6వ వార్డులో మున్సిపల్ అధికారులు వార్డు ప్రజలకు తడిపొడి చెత్తపై, ఇంటిలో కంపోస్టు ఎరువు తయారీ చేసుకోవడం గురించి అవగాహన కల్పించారు. డెంగ్యూ,



మలేరియా వ్యాధులపై అవగాహన ర్యాలీ తీసి ప్రతి ఫ్రైడేను డ్రై డేగా పాటించాలని వార్డు ప్రజలకు సూచించారు. రోడ్డు వెంట ఉన పిచ్చి మొక్కలు తొలగించడం జరిగింది. కార్యక్రమంలో మున్సిపల్ కార్యాలయ,వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, ఆర్పీలు, ప్రజాప్రతినిధులు, ఎస్‌హెచ్‌జీ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు పాతరోజులు గుర్తు చేస్తున్న కాంగ్రెస్ పాలన

## ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి



మోటకొండూర్, మేజర్‌న్యూస్ : ఉమ్మడి రాష్ట్రంలో రైతులు అనుభవించిన కష్టాలు ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో మళ్ళీ పునరావృతం అవుతున్నాయని ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి విమర్శించారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. రైతుబరోసా, భీమా ఎగ్గొట్టడం, రుణమాఫీపై మాట తప్పడం, సన్నాల బోనస్ ఊసే లేకపోవడంతో రైతులు ఉసురు తీస్తున్నారని మండిపడ్డారు. ఎరువుల కోసం రైతులు బారులు తీరుతున్న పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు. వ్యవసాయానికి సంబంధించిన పంటల ప్రణాళిక, కొనుగోలు కేంద్రాల ఏర్పాటు వంటి అంశాల్లో కాంగ్రెస్ వద్ద ఎలాంటి ముందుచూపులేక రైతులు అప్పులపాలై, వ్యవసాయం సంక్షోభానికి గురవుతుందన్నారు. రైతులతోపాటు అన్ని వర్గాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని అన్నారు. కేసీఆర్ ముందుచూపుతో చెరువులు, కుంటలు, వర్ధకాల్వలు పునఃనిర్మించడంతో భూగర్భ జలాలు పెరిగి వ్యవసాయం పండగలా సాగిందని గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం ఆమె బిఆర్‌ఎస్ నాయకులతో కలిసి చెరువులను సందర్శించారు. ఈ సమావేశంలో బిఆర్‌ఎస్ నాయకులు భూమండ్ల ఐలయ్య, పన్నాల అంజిరెడ్డి, సిరబోయిన నర్సింగ్ యాదవ్, భూమండ్ల బీరయ్య, జివిలికపల్లి వెంకటేష్, బొట్ల నరసింహ్మ, బోట్ల పాండు తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలి

బీబీనగర్,మేజర్,న్యూస్‌: బీబీనగర్ పట్టణంలో రైల్వే అండర్ బ్రిడ్జిని నిర్మించాలి బీఆర్‌ఎస్ పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు కలెక్టరేట్ ప్రజావాణిలో కలెక్టర్ హనుమంతరావుకు వినతి పత్రం అందజేశారు. ఈ



సందర్భంగా వారు మాట్లాడుతూ బీబీనగర్‌లో రైల్వే ట్రాక్ పట్టణాన్ని రెండుగా విభజిస్తుందని ప్రభుత్వ కార్యాలయాలు,హాస్పిటల్స్,స్కూల్స్ ఇతర మార్కెట్ అవసరాల కోసం ప్రజలు రైల్వే స్టేషన్‌లో ఉన్న ఫుట్ ఓవర్ బ్రిడ్జి ద్వారా ప్రయాణించవలసి వస్తుందని అన్నారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి ఉపయోగించుకోవడంలో ప్రజలు ముఖ్యంగా మహిళలు,వృద్దులు,విద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. రైల్వే టికెట్ చెక్కింగ్ అధికారులు స్క్వాడ్ వచ్చినప్పుడు పట్టణ వాసులకు కూడా జరిమాన వేస్తున్నారని అన్నారు. వాహనదారులు ఇక్కడ నుండి అక్కడికి ప్రయాణించాలంటే 2కిలోమీటర్ల దూరంలో రంగాపురం వద్ద ఉన్న ఆర్‌ఓఆర్ బ్రిడ్జి ద్వారా ప్రయాణించాల్సి వస్తుందని తెలిపారు. బైపాస్ నుండి ఏ ఇతర గ్రామానికి వెళ్లాలన్న 2 కిలోమీటర్ల చుట్టు తిరగాల్సిందేనని అన్నారు. పాత,కొత్త గ్రామానికి మధ్య రైల్వే అండర్ బ్రిడ్జి లేకపోవడం వలన ప్రజలు ఇబ్బందులకు గురువుతున్నారు కాబట్టి పాత గ్రామానికి కొత్తగా ట్రాక్ అవతల ఏర్పడిన గ్రామానికి మధ్యలో అనువైన చోట రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు మల్లగారి శ్రీనివాస్, బీఆర్‌ఎస్ మాజీ మండల అధ్యక్షుడు పిట్టల అశోక్,బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు చెంగల కిషన్‌రావు, గ్రామశాఖ అధ్యక్షుడు గోలి సంతోష్ రెడ్డి,అమృతం శివకుమార్, గుంటిపల్లి లక్ష్మీనారాయణ,దేవరకొండ శ్రీనివాస్,దేవరుప్పల పృద్వీరాజ్,మహమ్మద్ మిట్టు,పేబోయిన నరేష్ యాదవ్,పొట్ట అంజి,శ్రీకాంత్,ఉడుత మహేష్,గోర్కంటి శివకుమార్,వేముల శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

# గొర్రెల కాపర్లు అప్రమత్తంగా ఉండాలి

## గొర్రెల కాపరులు సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్

బీబీనగర్,మేజర్,న్యూస్‌: ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల పట్ల గొర్రెల,మేకల కాపరులు అప్రమత్తంగా ఉండాలని గొర్రెల కాపరుల జిల్లా ప్రధాన కార్యదర్శి సోము రమేష్ కురుమ సూచించారు. సోమవారం మండలంలోని పలు గ్రామాల్లో గొర్రెల షెడ్లను సందర్శించారు. గొర్రెల కాపరులకు వర్షాకాలంలో తీసుకోవల్సిన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలకు గొర్రెల మందను ఎత్తైన ప్రాంతంలో,కాలి మైదానంలో ఉంచాలని,విద్యుత్ లైన్‌లకు దూరంగా ఉండాలని అన్నారు. అదేవిధంగా జీవాలకు సీజనల్ వ్యాధులు రాకుండా వ్యాక్సిన్‌లు వేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గొర్రెల కాపరులు జంగయ్య, మల్లేష్, డబ్బగారి రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ పొట్ల రామనరసయ్య స్థూప నిర్మాణానికి సహకరించండి

## కొత్తపల్లి శివకుమార్ సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ సూర్యాపేట జిల్లా కార్యదర్శి

తిరుమలగిరి, మేజర్‌న్యూస్ : తిరుమలగిరి ముద్దుబిడ్డ ఉద్యమాల పోరు బిడ్డ కామ్రేడ్ పొట్ల రామనరసయ్య స్థూప నిర్మాణ పనులను తిరుమలగిరి కొత్త మున్సిపాలిటీ ఎదురుగా స్థూప నిర్మాణ పనులు ప్రారంభించారు. నబంబర్ 3న వారి 49వ వర్ధంతి సందర్భంగా స్థూప ఆవిష్కరణ జరుగుతుందని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి శివకుమార్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విప్లవాల చరిత్రలో కామ్రేడ్ రామనరసయ్య చెరగని సంతకం, రాబోయే తరాలకు మార్గదర్శి అని అన్నారు. ఉమ్మడి ఆంధ్ర రాష్ట్ర సిపిఐ (ఎంఎల్) పార్టీ కార్యదర్శిగా పని చేస్తున్నప్పుడు ఇందిరాగాంధీ ఎమర్జెన్సీ కాలంలో హైదరాబాదులో పట్టుకుపోయి వరంగల్ జిల్లా చిలకలగుట్ట అడవుల్లో చిత్రహింసలు పెట్టి ఎన్‌కౌంటర్ చేశారు. భూమి కోసం భుక్తి కోసం పోరాడిన బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కామ్రేడ్ రామనరసయ్య చరిత్రను రేపటి తరానికి అందించేందుకు మా పార్టీ ఆధ్వర్యంలో స్థూప నిర్మాణానికి ముందుకు వచ్చాము అందుకే అన్ని వర్గాల ప్రజలు, మేధావులు ముందుకొచ్చి ఆర్థిక, హార్థిక సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తుంగతుర్తి మాస్ లైన్ పార్టీ డివిజన్ కార్యదర్శి పేర్ల నాగన్న, పిడిఎస్‌యు స్టేట్ వైస్ ప్రెసిడెంట్ ఎర్ర అఖిల్, పిఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రేణుక, మాస్ లైన్ పార్టీ డివిజన్ నాయకులు కొండన్న, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

# వరద ముంపుకు గురైన ఇండ్లను పరిశీలించిన ఆర్డివో వేణుమాధవ్

తిరుమలగిరి మేజర్ న్యూస్ : మండలంలోని తొండ గ్రామంలో గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో వరద ముంపుకు గురైన ఇండ్లను సూర్యాపేట జిల్లా ఆర్డివో వేణుమాధవ్, స్థానిక తహసీల్దార్ హరిప్రసాద్ పరిశీలించారు. హైవేపై జరుగుతున్న బ్రిడ్జి పనులను పరిశీలించి వరద నీరు ఇండ్లలోకి వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని రోడ్డు పక్కన ట్రెంచ్ కొట్టి మట్టి పోయాలని హైవే అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ జాన్ మహ్మద్, జార్జిరెడ్డి, యాకుబ్‌రెడ్డి పాల్గొన్నారు.

### మధ్యంతరంగా ఆగిపోయిన సమీకృత

# మార్కెట్ పనులను వెంటనే పూర్తి చేయాలని ఆర్డీవోకు వినతి






చండూర్, మేజర్‌న్యూస్ : సమీకృత మార్కెట్ పనులు రెండు సంవత్సరాల క్రితం పని ప్రారంభించి మధ్యలోనే పనులు ఆపివేయడం వలన అట్టి నిర్మాణ ప్రాంతంలో అసంఘటిత కార్యక్రమాల అడ్డగా మారింది. అందులో బర్రెలు, గొర్రెలకు, పందులు, కుక్కలకు, నిలయంగా మారింది. అసంపూర్తిగా ఉన్నటువంటి నిర్మాణాలను కాంట్రాక్టర్ వెంటనే పనులను ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మున్సిపల్ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ ఆధ్వర్యంలో ఆర్డీవోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు బిజెపి నాయకులు మాట్లాడుతూ రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు వెంట ఉన్న చిరు వ్యాపారుల అడ్డాలు కోల్పోయి వీధిన పడ్డారు. అట్టి వారికి ఈ ఇంటిగ్రేట్ మార్కెట్ను నిర్మాణం చేసినచో చిరు వ్యాపారులకు ఉపాధి దొరుకుతుంది. అందువలన సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకొని పనులు ప్రారంభించగలరు. లేని యెడల బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి మోర్చా అధికార ప్రతినిధి కోమటి వీరేశం, జిల్లా కౌన్సిల్ సభ్యులు భూతరాజు శ్రీహరి, సింగిల్ విండో డైరెక్టర్ బోడా ఆంజనేయులు, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పేర్ల గణేష్, జిల్లా నాయకులు సముద్రాల వెంకటేశం, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి సామ వెంకటరెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా కార్యదర్శి ఇరిగి ఆంజనేయులు, జిల్లా నాయకులు కళ్లెం సురేందర్ రెడ్డి, పార్టీ ప్రధాన కార్యదర్శులు భూతరాజు స్వామి, సోమ శంకర్, ఉపాధ్యక్షులు కోమటి ఓంకారం, చేనగోని శేఖర్, పల్లగొని చంద్రమౌళి, పార్టీ కోశాధికారి మంచుకొండ సాగర్, దొటి కిరణ్ పార్టీ కార్యదర్శులు వీరమల్ల రామ్ శెట్టి, మర్రి నరేష్, బూత్ అధ్యక్షులు రవీందర్, చిట్టిపోల వెంకటేశం, బోయపల్లి కిరణ్, పున్న అరుణోదయ, దోటి నరేష్, నకిరికంటి శ్రీను పాల్గొన్నారు.

# అభివృద్ధి పై చర్చకు సిద్ధమా

### బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నర్రి నరసింహ



సంస్థాన్‌నారాయణపూర్, మేజర్‌న్యూస్ : కాంగ్రెస్‌లో 14 ఏండ్లు ప్రజా ప్రతినిధిగా అధికారంలో ఉన్న రాజగోపాల్ రెడ్డి మునుగోడుకు చేసింది శూన్యమని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్రి నరసింహ అన్నారు. ఆదివారం కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి పై అనుచిత వాక్యాలు చేసిన కాంగ్రెస్ నాయకుల తీరును ఖండిస్తూ మండల కేంద్రంలో విలేకర్ల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధికి బాటలు వేసింది కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని తెలిపారు. ఎమ్మెల్యేగా గెలిచి మునుగోడు నియోజకవర్గానికి అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించిన నాయకుడు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న మునుగోడులో అభివృద్ధి జాడలు కనిపించడం లేదని అన్నారు. రాజగోపాల్ రెడ్డి మోచేతి కింద నీళ్లు నాయకులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గురించి మాట్లాడే నైతిక అర్హత లేదన్నారు. రాజగోపాల్ రెడ్డి స్థానికుడు కాదని విమర్శించారు. బిఆర్ఎస్ నుండి వెన్నుపోటు పొడిచి కాంగ్రెస్ పార్టీలో చేరి మా నాయకుని పై విమర్శలు చేయడం సిగ్గుచేటు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు ఆందోజు శంకరాచారి, శివరాత్రి విద్యాసాగర్, జక్కిడి ధనవంత రెడ్డి, దోటి జంగయ్య, మైళ్ల యాదవ రెడ్డి, నలప రాజు రమేష్, జక్కర్తి పాపయ్య, తెలంగాణ బిక్షం, వడ్డేపల్లి రాములు, పాండురంగ నాయక్, ఆడెపు సురేష్, రాచకొండ గిరి, ఉప్పల ఆంజనేయులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నిరంతర అభ్యాసం అవసరం

### విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య

### విజ్ఞాన్స్‌లో బీటెక్ మొదటి సంవత్సరం తరగతులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి, మేజర్‌న్యూస్ : విద్యార్థులందరికీ నిరంతర అభ్యాసం అవసరమని, అప్పుడే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అన్నారు. సోమవారము భూదాన్ పోచంపల్లి మండల పరిధిలోని దేశ్‌ముఖి గ్రామంలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు తరగతులు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ విజ్ఞాన్స్ యూనివర్సిటీ ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పంచసూత్రాల (1.ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, 2.ప్లానింగ్, ట్రైనింగ్, కమ్యూనికేషన్ సిస్టమ్, 3.కౌన్సిలింగ్ సిస్టమ్, 4.సీఆర్‌టీ తరగతులు, 5. బోధన పద్ధతి) వల్లే తమ దగ్గర చదివిన విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తల్లిదండ్రులందరూ మీ పిల్లలను బాగా ప్రోత్సహించినట్లైతే వారు ఆరోగ్యంగా, మానసికంగా, సర్వతోముఖంగా అభివృద్ధి చెందుతారని తెలియజేశారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఫిజికల్ ఫిట్‌నెస్‌కు క్రెడిట్స్‌ను అందిస్తున్నామని వెల్లడించారు. విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి యూనివర్సిటీలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్‌ను నిర్వహిస్తామని తెలియజేసారు. ఇప్పటివరకు విద్యార్థులు పరీక్షలు రాయడానికే మాత్రమే ప్రిపేర్ అయ్యింటారని, ఇప్పటినుంచి మాత్రం జీవితంలో నెగ్గడానికి ప్రిపేర్ అవ్వాలని పిలుపునిచ్చారు. తమ యూనివర్సిటీలో చదువుకున్న విద్యార్థులలో 75 శాతం మంది పిల్లలకు మల్టీనేషనల్ కంపెనీలలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. తమ యూనివర్సిటీలో కౌన్సిలింగ్ సిస్టం ద్వారా ప్రతి 20 మంది విద్యార్థులకు







ఒక అధ్యాపకుడిని కౌన్సిలర్‌గా నియమిస్తామని చెప్పారు. దీని ద్వారా విద్యార్థులను ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేస్తూ విద్యార్థులలో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీసి వారి అభ్యున్నతికి, పరిపూర్ణ వ్యక్తిత్వ నిర్మాణానికి తోడ్పడుతామన్నారు. తమ యూనివర్సిటీలో పనిచేసే అధ్యాపకులు ప్రస్తుతం అందుబాటులో ఉన్న టెక్నాలజీలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం వలన నూటికి నూరు శాతం ఫలితాలను సాధిస్తున్నామన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీ అడ్వైజర్, రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ పూనం మాల కొండయ్య మాట్లాడుతూ విద్యార్థులకు నిరంతరం నేర్చుకోవాలనే తపన ఉండాలన్నారు. విద్యార్థులందరూ చదువులో మాత్రమే కాకుండా సాంస్కృతిక, సామాజిక కార్యక్రమాల్లో పాల్గొంటేనే మంచి ప్రొఫైల్ డెవలప్ అవుతుందని వారిలో కమ్యూనికేషన్, టీమ్ స్పిరిట్ పెంచడానికి కళాశాలలో ఎప్పుడూ ఏదో ఒక ఈవెంట్స్‌ను నిర్వహిస్తామని తెలియజేసారు. రిజిస్ట్రార్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ లక్ష్యాన్ని చేధించడంలో పట్టుదలే పెద్ద పెట్టుబడి అని, పట్టుదలతోనే లక్ష్య సాధన సాకారమవుతుందన్నారు. కెరీర్‌లో రాణించడానికి ప్రతి విద్యార్థి ఏకాగ్రతతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు నైపుణ్యాలు పెంపునకు చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉపయోగపడతాయని చెప్పారు. చదువే కాకుండా ఏదో ఒక క్రీడ ఆడితే మానసిక ఉల్లాసంతో పాటు శారీరక దృఢత్వం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, డైరెక్టర్లు, అధిపతులు, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

### మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అలజడి సృష్టిస్తున్న

# బీజేపీ విధానాలను వ్యతిరేకించాలి

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మతాలమధ్య చిచ్చుపెట్టి దేశంలో అలజడులకు కారణం అవుతున్న బీజేపీ ప్రభుత్వ విధానాలను లౌకికవాదులు, ప్రజాస్వామ్య వాదులు, ప్రజలు వ్యతిరేకించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు పిలుపునిచ్చారు. సోమవారం మోత్కూరు పట్టణ కేంద్రంలో సిపిఎం ఆధ్వర్యంలో మోత్కూర్, ఆత్మకూర్, గుండాల, అడ్డగూడూర్ మండలాల ప్రాంతీయ రాజకీయ శిక్షణా తరగతులను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో ప్రజలు ఎదుర్కొంటున్న పేదరికం, పెరిగిన ధరలు, ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగం వంటి సమస్యల నుండి ప్రజల దృష్టి మళ్లించేందుకు సంస్కరణల ముసుగులో లౌకికవాదం, సమానత్వం పై దాడిచేస్తూ, మతపరమైన ఉద్రిక్తతల్ని రెచ్చగొట్టడానికి బీజేపీ ప్రభుత్వం కుట్ర పన్నిందని, అన్ని మత సంస్థలకు సమానత్వం, న్యాయన్ని నిర్ధారించటం ద్వారా భారతదేశం లౌకిక విలువలను నిలబెట్టగలదని అన్నారు. దేశంలో ఏ మతమైన తమ ఆధ్యాత్మిక వ్యవహారాలను తాము సొంతంగా నిర్వహించుకునే హక్కును రాజ్యాంగంలోని ఆర్టికల్ 21ద్వారా ఇచ్చిందని, బీజేపీ ప్రభుత్వం తీసుకవచ్చిన వక్ఫ్ సవరణ కొత్త చట్టం ఒక మత వ్యవహారాలలో ఇతర మతస్థులు కల్పించుకోవడం అనేది భారత రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని, అన్నారు. దేశ లౌకిక, ప్రజాస్వామ్య,రాజ్యాంగ పునాదుల పరిరక్షణకు దేశ ప్రజలు కేంద్ర ప్రభుత్వ విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. రెండు రోజులు జరిగే ఈ క్లాసులలో మొదటి రోజు మతం – మతోన్మాదం అనే క్లాసును పిట్టల రవి బోధించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, రాచకొండ రాములమ్మ, మద్దెపురం రాజు, మోత్కూర్,ఆత్మకూర్ మండల కార్యదర్శులు గుండు వెంకటనర్సు, వేముల బిక్షం, సీనియర్ నాయకులు పైళ్ల యాదిరెడ్డి, కందుకూరి నర్సింహా, పిట్టల చంద్రయ్య, మెతుకు అంజయ్య, కురిమేటి యాదయ్య, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.